

తెల్లనారినట్టు సూచనగా కాకులు కావు కావు మని అరుస్తున్నాయి, పిచ్చుకలు కిచ కిచ మంటున్నాయి. చల్లటి గాలి కిటికీ లోంచి లోనికి వీస్తున్నాది. కొళాయి దగ్గర నీళ్లకోసం బిందెల చప్పుళ్లు! బరబరా తోము తున్న శబ్దాలు! కలగాపులగంగా మాటలు వినబడుతున్నాయి. ముగ్గు అమ్మే మనిషి వీధిలో కేకలు వేస్తూ అమ్మకానికి బయలు దేరింది.

రాత్రి వున్న నిశ్శబ్దత చెల్లాచెదురై పోయింది. పని మనుషులు వీధి గుమ్మాలు కడుగుతున్న చప్పుళ్ళు; పాలవాళ్ల కేకలు; పావుగొట్టి, ఇడ్లీలు అమ్మేవాళ్ల అరుపులు; యివన్నీ వుదయానికి స్వాగతం పలుకు తున్నట్టున్నాయి.

"పిన్నీ! పిన్నీ! సుజాత పిన్నీ!" తలుపు దబ దబా బాదేస్తోంది ఉష.

నిద్రమత్తు యింకా పూర్తిగా వదలని సుజాతకి ఆ పిలుపు కలలో లాగ అనిపించింది!

సీతాపతి కొంచెం యిటూ — అటూ కదిలేడు. సుజాతని మరింత దగ్గరకు లాక్కుని చేతుల్తో, కాళ్లతో చుట్టేసి పడుకున్నాడు. రాత్రంతా నిద్ర లేదు. తెల్లతెల్ల వారుతూండగా పడుకున్నారు యిద్దరూ! అప్పుడే పడుకున్నట్టు అనిపిస్తున్నాది! అంతలో తలుపు చప్పుడు!

"పిన్నీ! పిన్నీ!" మళ్లీ తలుపు బాదిన చప్పుడు! ఉష కేక! ప్రతీరోజూ యిదే వరస!

సుజాత విసుక్కుంది.

లేవాలంటే బద్ధకంగా వుంది ఆమెకి!

"అబ్బ! చూడండి, రాత్రంతా నిద్రలేదు. వళ్లు పచ్చి పుండులా వుంది, ఇప్పటికిప్పుడు లేచిపోయి పన్లు మొదలెట్టమంటే నా కెలా వుంటుంది. చెప్పండి? నేనూ మనిషినేనా!" సీతాపతి మొహంలో మొహంపెట్టి గోముగా అంది సుజాత.

కళ్లు పూర్తిగా తెరిచాడు సీతాపతి.

"ఏమిటి సుజాతా? ఎవరా తలుపు చప్పుడు!... బాప్‌రే! ఉష పిలుస్తోందా?! వదిన రమ్మంటుంది. లే లే, లేచి తొందరగా చీర కట్టుకో. బాగా తెల్లవారి పోయినట్టుంది. వదినా వాళ్లు ఏమనుకుంటారో ఏమిటో?..."

తన మాట వినిపించుకోని భర్త మీద కించిత్ కోపం వచ్చింది. అయినా తమాయించుకుంది, లేచి కూర్చుంది. చీర కోసం వెతికింది, కనిపించలేదు.

"నా చీర ఎక్కడ పెట్టేరు?... ఇలాగే వెళ్లిపోవాలా అవతలకి?..."రుసరుసలాడుతూ అంది.

చీర లేని సుజాతని చూసేసరికి పిచ్చి కోరిక తలెత్తింది సీతాపతిలో. కొంటెగా నవ్వేడు.

"మీరలా నవ్వితే నేను అవతలకి వెళ్లను అస్సలు. మీరు ఆఫీసుకు కెళ్లిందాకా యిలాగే పడుకుంటాను"అంది బుంగమూతి పెడ్తూ.

"అమ్మో! అంతమాటనకు సుజా! అవతల వదిన... మనిద్దరి పరువూ తీసే

స్తుంది! చూడు. ఈ మంచంకీ, గోడకి మధ్యన నీ చీర పడిపోయి వుంటుంది. గబగబా చీర తీసుకుని, సరిగ్గా కట్టుకుని వెళ్లు."

మంచం కింద నలిగిపోయి, వుండలా చుట్టుకుపోయిన చీరని పైకి తీసింది సుజాత

"సారీ సుజా! యింత పొద్దున్న నీకు లేవడం అలవాటు లేదని చెప్పేవు, నిజమే. కాని ఏం చెయ్యడం చెప్పు? అది పుట్టిల్లు! ఇది అత్తవారిల్లు! ఇక్కడ కొంచెం నీ అలవాట్లు మార్చుకోవాలి. నలుగుర్తోనూ సర్దుకుపోవడం నేర్చుకోవాలి. పెద్ద వదిన, చిన్న వదిన పని దొంగలు. నాకు తెల్సు.ఎంతో పెద్ద పని వున్నట్టు హడావుడిగా అటూ — ఇటూ పదిసార్లు తిరుగుతూంటారు. కాని ఆఫీసు వేళకి ఏ నాడూ వంట వండి పెట్ట లేదు. నువ్వు వచ్చేవు, నిన్ను మెల్లగా వంట లోకి తొయ్యాలని వాళ్ల తాపత్రయం. వాళ్ల స్వార్థం వాళ్లు చూసుకుంటున్నారు. కాని మన సంగతి వాళ్లు అర్థం చేసుకోరు. నువ్వు వెళ్లు మరొక్క అరగంట నాకు వదిలీ. నేను వచ్చి నీకు సాయం చేస్తాను. మరేం చెయ్యమంటావు చెప్పు అంతకంటే? ..."

జాలిగా అర్థిస్తున్నట్టున్న అతని మాటల్ని వినేసరిక్కి కరిగిపోయింది సుజాత.

మెల్లగా గడియ తీసి యివతలకి వచ్చింది.

అందరి కళ్లూ తన మీదే వున్నట్టు, అందరూ తనని కోర్టులో ముద్దాయిని చూసినట్టు చూస్తున్నారేమో ననిపించి గిల్టీగా ఫీలవసాగింది సుజాత. అయినా పైకి ఏ భావం కనబడనీయకుండా తన పన్లు తను చేసుకోసాగింది.

"ఏవమ్మా సుజాతా! ఇంత బేగిరం లేచి పోయేవు? ఇంకో గంట పడుకోలేకపోయేవూ? మాకేం పోయింది! నీకే నష్టం! మీ ఆయనకి ఆఫీసు వేళకి వంట అవకపోతే కస్సు బుస్సులాడతాడు!" నవ్వుతూనే అన్నా, విశాలాక్షి మాటల్లోని వ్యంగ్యం గ్రహించేసరికి దుఃఖంతో గొంతు పూడుకుపోయింది.

తనెప్పుడూ యింతే. ఎవరైనా పల్లెత్తు మాట అంటే చాలు అదేమిటో దుఃఖం ముంచుకొచ్చేస్తుంది!

అన్నయ్య ఎప్పుడూ అంటాడు అందుకే "దానికి నెత్తిమీద నీళ్ల కుండ వుంది. అందుకే అనుకున్నప్పుడల్లా కళ్లంట నీళ్లు వచ్చేస్తుంటాయి" అని!

కొత్తగా పెళ్లయిన తను, చీటికి మాటికి కళ్లనీళ్లు పెట్టుకుంటే "ఏమిటే ఏడుపు మొహం?" అని ఎవరైనా విసుక్కుంటారేమోనని భయంతో దుఃఖాన్ని దిగమింగి తోటి కోడలి మాటలకి ఏమీ జవాబివ్వకుండా వూరుకుంది.

పొయ్యి మండడం లేదు. వర్షా కాలం. కర్రలన్నీ తడిసి పోయేయి. కర్రల పొయ్యిమీద వంట!

అసలు సుజాతకి కర్రల పొయ్యి ఎలా మంట పెడ్తారో కూడా తెలీదు. అంత మంది వున్న యింట్లో గ్యాసు పట్టుమని పది హేను రోజులైనా రాదు. అందులోనూ రోజు రోజుకీ గ్యాసు ధర పెరిగిపోతున్నాది. అందుకే కర్రలపొయ్యి పెట్టింది విశాలాక్షి.

మలేరియాకి టీకాలు!

మలేరియా జ్వరాన్ని నిరోధించగల టీకా మందును జర్మను శాస్త్రవేత్తలు కనుగొన్నారు. మలేరియా వల్ల ఒక్క ఆఫ్రికాలోనే యేటా పదిలక్షల మంది చనిపోతున్నారు. మలేరియాకు టీకా మందుగా ఉపయోగపడగల "మెరి జోయిట్స్" ను పశ్చిమ జర్మనీ, అమెరికా శాస్త్రవేత్తలు రూపొందించారు. అయితే లక్షలాది మందికి టీకా మందును తయారుచేయడం ప్రస్తుతం సాధ్యం కాదు. జెనిటిక్ ఇంజనీరింగ్ సహాయంతో యాంటీజన్ల తయారీకి శాస్త్రజ్ఞులు కృషి చేస్తున్నారు.

ఏ కూరకి ఏ పోపు వెయ్యాలో, పులుసులు, సాంబార్లు అవీ ఎలా చెయ్యాలో కూడా తెలీని సుజాతకి కర్రల పొయ్యి మీద వంట అనగానే రోజూ పొద్దున్న నిద్ర లేచేసరికి గుండె గుభేలుమంటూ వుంటుంది.

విశాలాక్షి వీధిలో కొచ్చిన కూరలు బేరం చెయ్యడానికి వెళ్లింది. ఆవిడ వెళ్లిందీ అంటే అరగంట దాకా రాదు. కూరలు ఎంచి, తూచి కొనటం, కూరలవాళ్లతో అనవసర బాతాఖానీ యివన్నీ అయ్యేసరికి, యివతల సుజాత కాకుండా మరెవ్వరైనా వంట సరిగ్గా వచ్చిన వాళ్లకైతే సగం వంటయి పోతుంది!

సుజాత కళ్లు మండి పోతున్నాయి పొగకి. మనసు మరింత మండిపోతున్నాది.

కాని కర్రలు మాత్రం మండడం లేదు.

సీతాపతి కర్రల పొయ్యి ముట్టించడంలో ఎక్స్‌పర్ట్. "అతన్ని వెళ్లి లేపితే బాగుణ్ను" అనుకుంది!

కాని యిప్పుడు తను, గదిలో కెళ్లి అతన్ని లేపిందంటే, అతను వదలరు. అల్లరి పెడతారు. అదీకాక చూచాయగానైనా యింట్లో వాళ్లకి తెల్సిందంటే తిట్లు తనకే!

"అతను మగాడు! పొద్దున్నే నీతోపాటూ లేచిపోవాలని ఎక్కడుంది? ఎంత సేపైనా పడుకుంటాడు!" అని.

అందుకే సుజాత అటు వెళ్లలేదు.

పచ్చడి రుబ్బడానికి పీట వేసుకుని రుబ్బు రోలు దగ్గర కూర్చుంది. అర్ధశేరు పప్పు!

రెండు పూటలకి సరిపడాలి మరి!

ఎప్పటికి నలుగుతుంది?

ఎంత తొందరగా రుబ్బుదామన్నా రోలు అరిగిపోయి వుంది. నలిగేసరికి ఖచ్చితంగా అరగంట పైనే పడ్తుంది!

సుజాతకి తీరని దుఃఖంగా వుంది.

రుబ్బుతూ ఆలోచిస్తోంది—

నిజంగా తనెప్పుడూ యిలాంటి పన్లు చెయ్యలేదు. అమ్మ ఏనాడూ తనని వంట పక్కకే రానిచ్చేది కాదు. ఎప్పుడైనా సాయం చేద్దామని వెళ్లినా, "పెళ్లయ్యాక ఎలాగూ తప్పదు. ఇప్పుడైనా హాయిగా చదువుకుని మంచి మార్కులు తెచ్చుకోవే" అనేది! తీరా పెళ్లిచూపు లప్పుడు, "మా అమ్మాయికి వంట పన్లు అన్నీ వచ్చు" అని చెప్పింది గొప్పగా! పన్లు రావంటే ఇక్కడ చేసుకోరంటారో భయం! అప్పుడప్పుడు అమ్మ వంట చెయ్యడం అదీ చూసి జ్ఞాపకం పెట్టుకుని, మిగతావి వూహించుకుని ఎలాగో తంటాలు పడ్తున్నాది.

ఇంతమంది వున్నారు. ఎవ్వరూ వంటకి సాయంకైనా రారేమిటి? ఈ యింట్లో ఆడవాళ్లకన్నా మగవాళ్లే నయం. మరిదివచ్చి కూర కలిపి వెళ్లేడు. పొయ్యి విసిరేడు. ఏమైనా అందామన్నా యింకా స్నానం చెయ్యలేదని సాకు చెప్తారు. ఎప్పటికీ స్నానం చెయ్యరు. స్నానం చెయ్యడానిక్కూడా తీరుబాటు లేనన్ని పన్లు వున్నా యంటారు మళ్లీ!

ఏదీ గట్టిగా అడిగే స్వభావం కాదు సుజాతది.

అంటే పడ్డమేగాని తిరిగి అనడం తెలీదు ఆమెకి.

"వాళ్లూ ఆడవాళ్లే! అయినా అనే అధికారం వాళ్లకుంది, కాని అర్థం చేసుకునే హృదయం మాత్రం లేదు" వాపోయింది సుజాత. కళ్లంట నీళ్లు వచ్చేస్తూంటే అతి కష్టం మీద ఆపుకుంటూ పచ్చడి రుబ్బుతోంది.

"సుజా! కాఫీ!" అంటూ వంటింట్లోకి వచ్చేడు సీతాపతి.

దగ్గరగా వచ్చి సుజాత పక్కనే కూర్చుని ఆమె ముఖంలోకి చూసి గతుక్కుమన్నాడు.

"అరే! ఏడుస్తున్నావా? ఏమైంది?" అడిగేడు ఆదుర్దాగా.

"లేదండీ. పచ్చడి కంట్లో తుళ్లింది. కళ్లు మండుతున్నాయి" అందంగా అబద్ధం ఆడింది.

"సారీ డియర్! ఏమనుకోకు. నీకు సాయం చేస్తానని చెప్పేను కదూ. నిద్ర పట్టేసింది. పోనీ యిప్పుడు చెప్పు ఏం చెయ్యాలో. కాఫీ వెచ్చపెట్టుకు తాగెయ్యనా? వదినలిద్దరూ ఏరీ? ఎవ్వరూ యిక్కడ లేరేం ...?" కాఫీ వెచ్చబెట్టుకుంటూ అడిగేడు సీతాపతి.

ఏం చెప్తుంది సుజాత?!

మాట్లాడకుండా వూరుకుంది. "భర్త అయినా తనని ఆ మాత్రం అర్థం చేసుకుంటున్నారు. అంతే చాలు" అనుకుని నిట్టూర్చింది.

విశాలాక్షికి తొమ్మిది మంది పిల్లలు. ఆఖరి పిల్ల రెండేళ్లది! రెండో ఆవిడ, సరస్వతికి, ఐదుగురు పిల్లలు!

కా వ్రా

తొమ్మిదింటికి తీరుబాటుగా స్నానాలు చేసుకుని, వంటింట్లో కొచ్చేరు యిద్దరూ!

అమర్చిన దాంట్లో అత్తగారు వేలు పెట్టినట్టు ఒకరు మజ్జిగ రుద్ది వెన్నతీస్తే, మరొకరు పీటలు—కంచాలు వేసేరు.

వడ్డించడం పని సుజాతదే.

పిల్లలకి అన్నాలు తినిపించే మిషతో పిల్లల పక్కనే కూర్చున్నారు యిద్దరూ.

సీతాపతి భోంచేసి గదిలోకి వెళ్లిపోయేడు.

సుజాత మనస్సు కొట్టుకుపోతోంది!

వెంటనే గదిలోకి వెళ్లిపోయి అతని గుండెల్లో తల దాచుకుని వెక్కి వెక్కి ఏడ్వాలనుంది!

భర్త ఆఫీసు కెళ్తున్నప్పుడు భార్య వీధిలో కొచ్చి, కళ్లతోనే ఏవేవో తీయగా మాట్లాడి, సంతోషంగా సాగనంపుతుందని వింది.

సీతాపతి ఆఫీసు కెళ్లే టైం అయింది.

సుజాతకి అతనిక్కావల్సినవి అందించాలని వుంది. అతను చేసే చిలిపి చేష్టలకి పరవశించి పోవాలనుంది! కాని ధైర్యం చెయ్యలేక పోతోంది. సగం వడ్డిస్తూ మధ్యలో వెళ్ళి పోతే ఏం బాగుంటుంది?...

బీరువాలోంచి బట్టలు తీస్తున్న సీతాపతి భార్య గురించే ఆలోచిస్తున్నాడు.

అతనికీ సుజాతని పిలవాలని వుంది! తన సుజాతతో గంటల తరబడి కబుర్లు చెప్పాలనీ, ఆమెను దగ్గరగా ... యింకా దగ్గరగా ... హృదయానికి హత్తుకుని ముద్దులతో ముంచెత్తాలనీ, ఆమె శరీరం లోని ప్రతీ అణువునూ స్పృశించి, పరవశించి పోవాలనీ వుంది! కాని అది సాధ్యమయ్యే పని కాదు. అతనికి సిగ్గూ, భయమూ రెండూ ఎక్కువే!

పైగా పెద్ద వదినగారు నోటి దురుసు మనిషి!

"హవ్వ! ఇన్నాళ్లకి ఈ మగాడొక్కడే పెళ్ళిచేసుకుని పెళ్లాన్ని తెచ్చుకున్నాడమ్మా!" అంటూ బుగ్గలు నొక్కుకుంటూ అందరితో చెప్తుందేమోనని అనుమానం!

అతనిలోని భావోద్వేగాన్ని పైకి కనబడనీయకుండా మామూలుగా జోళ్లు వేసుకుని వంటింటి గుమ్మం దగ్గరకు నడిచేడు.

"సుజా! నేను ఆఫీసుకి వెళ్తున్నాను" అని చెప్పి వెళ్లిపోయేడు.

సుజాతకి ప్రాణం ఆగిపోయినట్టనిపించింది. "తన బతుకు యింతేనా!" అనుకుంది ఆ క్షణంలో.

* * *

సాయంత్రం అయిదయింది. అప్పుడే పడుకుని లేచింది సుజాత. పెరట్లో కెళ్లి రెండుసార్లు సబ్బు రుద్ది ముఖం బాగా కడుక్కుంది. మెడా, కంఠం, చెవులు, అంతటా పఫ్‌తో పౌడరు దట్టంగా అద్దింది. ఎర్రటి సింగార్ గుండ్రంగా రెండు కనుబొమల మధ్యన పెట్టింది. తలంటుకున్న జుత్తు వదులుగా అల్లి జడ వేసింది. బీరువాలోంచి తెల్లటి జాకట్టు, చిన్న చిన్న నీలం పువ్వులున్న తెల్లటి పాలియస్టర్ చీర తీసింది. కుచ్చిళ్లు అన్నీ ఒకే లైనులో వచ్చేటట్టు, అందంగా కనబడేటట్టు కష్టపడి కట్టింది చీరని!

"...భర్త ఆఫీసు నుంచి వచ్చే టైంకి తను చిరునవ్వుతో ఎదురువ్వాలి! అతను తనను చూసి అమాంతం ఎత్తుకున్నంత పని చెయ్యాలి! అతను షర్టు, బనియను కూడా విప్పేక, అతని గుండెలమీద వాలిపోయి గుసగుస లాడుకోవాలి. పెదవుల కందని భావాలు, కళ్లతోనే తెలపాలి! తన్మయత్వంలో మునిగిపోవాలి!..."

తీయని ఊహల్లో తేలిపోతూ పరుపు మీదున్న బెడ్‌షీట్ శుభ్రంగా దులిపి నీట్‌గా సర్దింది. గలీబులమీద "స్వీట్ డ్రీమ్స్" అని అందంగా ఎంబ్రాయిడరీ చేసిన వైపు పైకి కనబడేటట్టు తలగడాలని సరిచేసింది.

"పిన్నీ! అమ్మ పిలుస్తున్నాది" అంటూ తలుపు తోసుకుని వచ్చింది పన్నెండేళ్ల అరుణ.

నవనాడులూ కృంగిపోయేయి సుజాతకి.



గ మ ని క

పాఠకులు పడ్డ వంటలే పడితే "ఎప్పుడూ అవే" వంటలా? అంటారు. కనుక 'వంటలు' పంపే వారు ఓసారి పాత సంచికలు తిరగేసి అందులో లేనివి వ్రాసి పంపమని—సాధ్యమైనంత క్లుప్తంగా వ్రాయమని మనవి.

సం.

పవిత్ర రుద్రాక్ష

1 నుండి 14 ముఖములుగల పవిత్ర రుద్రాక్షలు, చందనం, తులసి, పసుపుపచ్చ మరియు గులాబిరంగుల జపమాలలు. శిలాజిత్తు, గోరోచనం, దక్షిణావర్తశంఖము, అదృష్టమును కల్పించే శ్రేష్ఠమైన రాళ్ళు, లభించును. కోరినవారికి వరలపట్టి పంప బడును. హిందీ లేక ఇంగ్లీషులో వ్రాయండి.

Shree Jagdamba Bhawan
(A.M.) SONEPAT-131001.

సంతానము గర్భాశయ వ్యాధులు, సెక్స్ ఆంతరంగిక సమస్యలు, సుఖ వ్యాధులు, మొలలు, చర్మ వ్యాధులకు అనుభవ చికిత్స. పోస్టుద్వారాకూడా చికిత్స కలదు.

సరోజ నర్సింగ్ హోమ్,

డాక్టర్ యన్. సరోజిని, డాక్టర్ వి. మధు
H.O. కొత్తపేట చౌకు, కె. టి. రోడ్,
విజయవాడ—1.
బ్రాంచి: శీలంవారివీధి, జిన్నాటవర్, గుంటూరు.

B.Ed/M.B.A:
డైరెక్ట్ B.A/M.A:
P.U.C/D.Com:
టీచర్స్ ట్రైనింగ్ మరియు
లైబ్రరీసైన్స్ Dip. కోర్సులకు:
పోస్టల్/ఓరల్ శిక్షణ. ప్రాస్పెక్టస్ 5/- రు.
ప్రసాద్ కామర్స్ కాలేజి
బృందావన్ గార్డెన్స్, గుంటూరు-6. PHONE 25520.

కా మా

కాళ్లకింద భూమి కదిలిపోయినట్టయింది. అరుణ వెనకాలే వెళ్లింది చేసేది లేక.

"రా. రా. ఈ దొండకాయలు కొంచెం తరిగిపెట్టు. మూడు వందల దొండ కాయలు! ఒక్కర్తినీ ఎంతకని తరగను? అందుకే నిన్ను పిల్చేను." విశాలాక్షి మరో కత్తిపీటని అందించింది సుజాతకి.

ఆవిడ తరిగిన వెన్నో లేవు. అప్పుడే వచ్చినట్టు తెలుస్తూనే వుంది.

"నేనిప్పుడు తరగను. తర్వాతొచ్చి తరుగుతాను. అందాకా అవి అలా వుంచండి." అని అనాలకుంది.

కాని అనలేదు.

అసలు ఆవిడను చూస్తేనే ఎందుకో గుండె దడదడలాడుతుంది.

"నడిచిన ఎద్దునే పొడవమన్నట్టు తను మారు మాట్లాడకుండా అన్ని పన్లూ చేస్తూంటే తనకే మరీ చెపుతుంది యీావిడ! తను పన్లు ఎగ్గొట్టేరకం కాదు. కాని దేనికైనా సమయం సందర్భం అన్నది వుంది. అతను ఆఫీసుకు వెళ్లేటప్పుడు, ఆఫీసు నుంచి వచ్చేటైంలో కాస్తంత భర్తతో ఏకాంతం కోరుకోవడం తప్పా?! ఏమైనా అందామన్నా 'మంచి'గా అర్థం చేసుకోదు ఆవిడ" అనుకుంది సుజాత.

మాట్లాడకుండా తరగడానికూర్చుంది. మనసులో తోటి కోడలు మీద పీకలదాకా కోపం వుంది. మింగలేక, కక్కలేక అవస్థ పడి పోతున్నాది.

విశాలాక్షి రెండేళ్ల కూతురు అక్కడ జాగా అంతా పాడుచేసింది. మరో పిల్ల వచ్చి ఏదో కొనిపెట్టమని పేచీ పెట్టడం మొదలు పెట్టింది. వాళ్లిద్దర్నీ తీసుకుని విశాలాక్షి అవతలకి వెళ్లిపోయింది.

అంతే! సుజాత ఒక్కర్తే కూర్చుని దొండకాయలన్నీ తరగడం పూర్తి చేసింది. కాని ఆమె రాలేదు!

వళ్లు మండిపోయింది సుజాతకి.

ఆమె మనసు, శరీరం, రెండూ తొందర పడుతున్నాయి సీతాపతి కోసం. ఎంత వేగిరం గదిలోకి వెళ్లిపోదామా అని వుంది.

వెళ్లిపోదామని లేవబోతూంటే విశాలాక్షి వచ్చేసింది చంకలో పిల్లతో.

"సుజాతా! ఆ బియ్యం, రాళ్లు అవీ ఏరేసి, కడిగేసి, పొయ్యిమీద పెట్టే. ఆలస్యమయితే పిల్లలు ఆకలికి వుండలేరు. ఏడుస్తారు" ఆజ్ఞాపించింది!

ఆవిడ ఆజ్ఞ సుగ్రీవాజ్ఞ! తిరుగులేదు.

కళ్లంట నీళ్లు వచ్చేస్తున్నాయి సుజాతకి. ఆపుకుందికి విశ్వ ప్రయత్నం చేస్తున్నాది. బియ్యంలో రాళ్లు ఏరింది; కడిగింది. పొయ్యి ముట్టిస్తూంటే సీతాపతి వచ్చేడు నేరుగా వంటింట్లోకి.

తను ఎన్ని అనుకుంది? ఎన్నివూహించింది? ఛీ! ఛీ! అడుగడుగునా అపశృతులే.

"సుజాతా! మీ అమ్మావాళ్ల దగ్గర్నుంచి వుత్తరం వచ్చింది." వస్తూనే అందించేడు సీతాపతి, భార్య చేతికి.

ఉత్తరాన్ని గబగబా రెండు మూడు సార్లు చదివేసింది—

"మా అమ్మకి నన్ను చూడాలని వుందిటండీ. ఓసారి వెళ్దామా?" అడిగింది సుజాత. రాత్రి గదిలోకొచ్చేక, భర్తకిదగ్గరగా కూర్చుని అతని జుత్తులోకి వేళ్లు పోనిస్తూ.

"అలాగే సుజా! తప్పకుండా. రేపు శలవు చీటీ ఎవరిచేతనైనా పంపించేస్తాను. పొద్దుట బస్సులోనే వెళ్దాం. సరేనా!" అన్నాడు ఆమెను మీదకు లాక్కుంటూ.

"మరి మీ వదినగారికి ఏమని చెప్తారు?" సందేహంగా అడిగింది.

"మీ అమ్మకి వంట్లో ఏమీ బాగాలేదు, అందుకే రమ్మని వ్రాసేరని చెప్తాను. ఓ... కే..."

ఆమెకి మహా సంతోషంగా వుంది. పుట్టింటి కెళ్తే ఏ పనీ చెయ్యక్కర్లేదు. కొత్త సినిమాలన్నీ చూడొచ్చు. ఇక్కడైతే సినిమాకి వెళ్తారని తెలిస్తే చాలు పిల్లలందర్నీ తమ వెంట పంపించేస్తుంది తోటి కోడలు!

అక్కడైతే తామిద్దరే. ఎవ్వరూ వెంట పడరు వస్తామని. అన్నా అమ్మ ఒప్పుకోదు. "వాళ్లిద్దరూ సరదాగా వెళ్తూంటే మధ్యలో మీరెందుకు?" అంటుంది!

ఈ పన్లు... పన్లు... హడావుడి... పొయ్యి... కర్రలు... వంట... వడ్డన... వాటినుంచి తాత్కాలికంగానైనా తనకి విశ్రాంతి లభిస్తుంది!

కాని యీ విశ్రాంతి 'కామా' లాంటిది!

"ఫుల్‌స్టాప్ అన్నది దీనికి లేదు" అని సుజాతకీ తెల్సు.